www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 2 మార్చి 2025
5
ఏలూరు

## ట్రాఫిక్ ఉల్లంఘనలపై 3091 కేసులు

**ఏలూరు:** ట్రాఫిక్ నిబంధనలను పాటించని వాహనదారులపై ఫిబ్రవరి నెలలో 3091 కేసులు నమోదు చేసి, రూ.1.05 కోట్లు అపరాధ రుసుం విధించినట్లు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులపై 905 కేసులు, ట్రిపుల్ డ్రైవింగ్ 31 కేసులు, రవాణా, రవాణేతర వాహనాలకుగాను డ్రైవింగ్ లైసెన్స్ లేనివారిపై 356, వాహన బీమా లేనివి 291, ఫిట్‌నెస్ లేనివి 143, ట్యాక్స్ చెల్లించని వాహనాలపై 132 కేసులు, 1202 ఇతర కేసులు జిల్లాలోని వాహన తనిఖీ అధికారులు నమోదు చేసినట్లు షేక్ కరీమ్ తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. సీట్ బెల్ట్ ధరించి కారు నడపడం అలవాటుగా మార్చుకోవాలని, రవాణా వాహనాలకు క్రమం తప్పకుండా ట్యాక్స్, బీమా చెల్లిస్తూ, పర్మిట్, పొల్యూషన్, ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని ఆయన వాహనదారులను కోరారు.

# కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్..!

**రేపు పట్టభద్రుల ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు**

**ఉదయం 8 గంటలకు సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రారంభం**

**మొత్తం 28 టేబుల్స్‌పై ఎనిమిది రౌండ్లలో ఓట్ల లెక్కింపు**

**మొత్తం పోలైన ఓట్లు 2,18,902**

**ప్రతి రౌండ్‌కూ 28 వేల ఓట్లు లెక్కించే అవకాశం**

**ఓట్ల లెక్కింపులో మూడు షిప్టులుగా 700 మంది సిబ్బంది**

**తొలి ప్రాధాన్యతా ఓటులో తేలిపోతే 24 గంటల్లోనే ఫలితం**

**ఎలిమినేషన్‌కు వెళ్తే ఎక్కువ సమయం పట్టే అవకాశం**

కౌంటింగ్ హాల్లో ఓట్ల లెక్కింపునకు సిద్ధం చేస్తున్న టేబుళ్లు

**ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి**

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సిఆర్ఆర్ వట్లూరు ఇంజినీరింగ్ కాలేజీలో ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగ్గా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు చెందిన బ్యాలెట్ బాక్సులన్నీ సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలోని స్ట్రాంగ్‌రూముల్లో భద్రపర్చారు. కౌంటింగ్ రోజు ఉదయం ఏడు గంటలకు అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూములు తెరిచి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాలులోకి చేర్చనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 3,14,984 మంది పట్టభద్రులు ఓటర్లుగా ఉండగా, రెండు జిల్లాల్లో 456 కేంద్రాల్లో 2,18,902 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ కొంచెం భిన్నంగా ఉంటుంది. ప్రాధాన్యతా అంకెల ఓట్లు ఆధారంగా ఓట్ల లెక్కింపు జరగనుంది. ముందుగా బ్యాలెట్‌లను కట్టలుగా కడతారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల వరకూ కట్టలు కట్టే ప్రక్రియ సాగే అవకాశం ఉందని చెబుతున్నారు. సాయంత్రం నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఓట్ల లెక్కింపునకు మొత్తం 28 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారు. టేబుల్‌కు వెయ్యి ఓట్లు చొప్పున ప్రతి రౌండ్‌లోనూ 28 వేల ఓట్లు వరకూ లెక్కించనున్నారు. మొత్తం ఎనిమిది రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాగనుంది. ఇంకా ముందుగా ఫలితం వెల్లడించేందుకు కౌంటింగ్ ప్రక్రియలో మార్పులు, చేర్పులు చేపట్టే అవకాశాలను అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఓట్ల లెక్కింపు ఒక్క రోజులో పూర్తయ్యే అవకాశం లేకపోవడంతో షిప్టుల వారీగా పని చేసేందుకు మొత్తం 700 మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించారు. టేబుల్‌కు ఒక్కరు చొప్పున అభ్యర్థులు ఏజెంట్లను నియమించుకోవాల్సి ఉంది. ఓట్ల లెక్కింపు రోజు భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

**తొలి ప్రాధాన్యతా ఓటుతో ఫలితం రాకపోతే ఇలా..**

ముందుగా పోలైన ఓట్లలో చెల్లుబాటు ఓట్లను పరిగణనలోకి తీసుకుంటారు. చెల్లుబాటు అయిన ఓట్లలో మొదటి ప్రాధాన్యతతో వేసిన ఓట్లు సగానికంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. మొత్తం 2,18,902 ఓట్లు పోలయ్యాయి. ఇందులో రెండు లక్షల ఓట్లు చెల్లుబాటు ఓట్లుగా పరిగణిస్తే విజేతగా ప్రకటించే అభ్యర్థికి లక్షా ఒక ఓటు రావాల్సి ఉంటుంది. మొదటి ప్రాధాన్యతా ఓట్లలో ఏ అభ్యర్థీ ఈ మార్క్‌ను చేరుకోకపోతే ఎలిమినేషన్ ప్రక్రియను ప్రారంభిస్తారు. గెలుపు కోటాకు సరిపడినన్ని ఓట్లు ఎవరికైతే వస్తాయో అప్పటి వరకూ మిగతా ప్రాధాన్యతా ఓట్లను లెక్కిస్తారు. ఈ విధంగా మొదటి ప్రాధాన్యత ఓటు తర్వాత రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం జరుగుతోంది. పోటీ చేసిన అభ్యర్థుల్లో అందరికన్నా మొదటి ప్రాధాన్యతా ఓట్లు తక్కువ వచ్చిన అభ్యర్థి నుంచి ఈ ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆరోహణ క్రమంలో అభ్యర్థుల మొదటి ప్రాధాన్యతా ఓట్ల జాబితాను తయారు చేస్తారు. ఇలా ప్రతి అభ్యర్థికీ రెండో ప్రాధాన్యతా ఓటు ఎవరికి వేశారనేది లెక్కించి ఆ ఓట్లను ఆయా అభ్యర్థులకు జమ చేస్తారు. ఇలా కింద నుంచి పై వరకూ ఇదే తరహాలో లెక్కించి ఈ ఓట్లను వారికి కలుపుతూ చివరి అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తూ వెళతారు. ఒకవేళ ద్వితీయ ప్రాధాన్యతా ఓట్లలోనూ మెజార్టీ ఓట్ల మార్కుకు ఏఅభ్యర్థీ చేరుకోకపోతే తృతీయ ప్రాధాన్యతా ఓట్లను గణించి ఆ అభ్యర్థులకు జమ చేస్తారు. ఎలిమినేషన్ రౌండ్ జరిగితే మొదటి ప్రాధాన్యతా ఓటుతోపాటు ఇతర ప్రాధాన్యతా ఓట్లు సైతం చాలా కీలకంగా మారనున్నాయి. ఎలిమినేషన్ రౌండ్‌కు ఓట్ల లెక్కింపు వెళ్తే ఫలితం రావడానికి రెండు రోజులు వరకూ పట్టే అవకాశం ఉంది.

పరీక్షల నిర్వహణ తీరును పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి బి.ప్రభాకర్‌రావు, ఆర్ఐఒ యోహాన్

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు తొలిరోజు శనివారం జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం 8:30 గంటలకు గేట్లు తీసి విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. తొలిరోజు కావడం, మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్ష కావడంతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు పెద్దఎత్తున పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మొత్తం జిల్లావ్యాప్తంగా 55 కేంద్రాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగాయి. జిల్లావ్యాప్తంగా 18,828 మందికి 17,704 మంది హాజరవ్వగా 1,123 మంది గైర్హాజరయ్యారు. 94 శాతం హాజరు నమోదైంది. సాధారణ విద్యార్థులు 16,315 మందికి 15,589 మంది హాజరవ్వగా 725 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్యా విభాగంలో 2,513 మందికి 2,115 మంది హాజరవ్వగా 398 మంది గైర్హాజరయ్యారు. ఏలూరులోని వివిధ పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఇంటర్మీడియట్ పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారి బి.ప్రభాకర్‌రావు, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కె.యోహాన్ మాట్లాడుతూ జిల్లాలోని 55 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించినట్లు, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## అడవి తేనెటీగల దాడి

**నలుగురికి తీవ్ర గాయాలు**

**ప్రజాశక్తి - పోలవరం**

అడవి తేనెటీగల దాడిలో నలుగురు తీవ్ర గాయాలపాలైన ఘటన శనివారం పోలవరం ప్రాజెక్టులో జరిగింది. అటవీశాఖ ఫారెస్టు రేంజర్ ఎస్‌కె.వలీ తెలిపిన వివరాల ప్రకారం పోలవరం గ్రామానికి చెందిన సోమరౌతు శ్రీను, ఆయన కుమారుడు సోమరౌతు గణేష్ పోలవరం ప్రాజెక్టులో పాత చేగొండపల్లి గ్రామంలో ఉంచిన తమ పశువులను మేపుతుంటారు. పాలు తీసుకుని రావడానికి నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఉదయం పాలు తీసుకురావడానికి తమ మోటారు సైకిల్‌పై బయల్దేరి వెళ్తుండగా మార్గమధ్యంలో 902 కొండ ప్రాంతంలో అడవి నుండి వచ్చిన తేనెటీగల గుంపు దాడి చేయడంతో వారు మోటారు సైకిల్ అక్కడే వదిలి పరుగులు పెట్టారు. వారితో పాటు మరో మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న పోలవరం ప్రాజెక్టు కార్మికులు ఇంటి వీరబాబు, అడ్డూరి రామచంద్రరావులపైనా తేనెటీగలు దాడి చేయడంతో వారు కూడా ప్రాణభయంతో పరుగులు పెట్టారు. సమీపంలోని ప్రాజెక్టు కార్మికులు దీన్ని గుర్తించి తీవ్ర గాయాల పాలైన నలుగురిని పోలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యాధికారి కృష్ణంరాజు ప్రథమ చికిత్స అందించారు. వారిలో తీవ్ర అస్వస్థతకు గురైన సోమరౌతు శ్రీనును మెరుగైన చికిత్స కోసం రాజమహేంద్రవరం తరలించినట్లు వైద్యాధికారి తెలిపారు.

క్షతగాత్రుడిని తరలిస్తున్న వైద్య సిబ్బంది

## 3న పకడ్బందీగా ఓట్ల లెక్కింపు

**కౌంటింగ్ సిబ్బందికి శిక్షణలో రిటర్నింగ్ అధికారి, ఏలూరు కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ప్రజాశక్తి - ఏలూరు**

ఓట్ల లెక్కింపుపై పూర్తి అవగాహన చేసుకుని పారదర్శకతతో ఓట్ల లెక్కింపు చేయాలని తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సిబ్బందిని ఆదేశించారు. స్థానిక సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు సిబ్బందికి నిర్వహించిన శిక్షణలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లెక్కింపు సిబ్బంది అందరూ మూడో తేదీ ఉదయం 6 గంటలకే హాజరు కావాలని ఆదేశించారు. ముందుగా బ్యాలెట్ బాక్సులకు ఉన్న సీళ్లను పరిశీలించాలన్నారు. బ్యాలెట్ బాక్సుల్లో ఎన్ని ఓట్లు ఉన్నాయనే విషయాన్నీ ఏజెంట్లకు తెలియజేయాలన్నారు. ఓట్ల లెక్కింపు డెమోను సిబ్బందికి కలెక్టర్ స్వయంగా చేసి చూపించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, ఆర్‌డిఒలు అచ్యుత్ అంబరీష్, రమణ, జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు పాల్గొన్నారు.

# సాగు, తాగునీటి సమస్య తలెత్తకూడదు

**సకాలంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టండి - ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం**

**ప్రజాశక్తి - దెందులూరు**

నిర్దేశించిన సమయంలోగా ఇరిగేషన్ కాలువలు, చెరువుల్లో గుర్రపుడెక్క, తూడు, పూడికతీత పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో ఉంచాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏలూరు రూరల్, దెందులూరు మండలం సత్యనారాయణపురం, సింగవరం, భీమడోలు మండలం గుండుగొలను తదితర ప్రాంతాల్లో ఇరిగేషన్ కాలువలు, చెరువులను శనివారం ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పనులకు ఎటువంటి నిధుల కొరతా లేదని, గుర్రపుడెక్క, తూడు, పూడికతీత పనులు చేయని కారణంగా సాగు, తాగునీటి సమస్య తలెత్తిందనే ఫిర్యాదు అందితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. నిర్దేశిత సమయంలోగా ఇరిగేషన్ కాలువలు, చెరువుల్లో గుర్రపుడెక్క, తూడు, పూడికతీత పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా సమస్యలు తలెత్తితే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని, అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడా సాగు, తాగునీటికి ఎటువంటి కొరతా లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతంలోని పొలాలకు సాగునీరు, ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న తూడు, గుర్రపుడెక్క వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియ వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ కెనాల్స్ నుండి అనధికార సాగునీటి వినియోగం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సత్యనారాయణపురం, సింగవరం గ్రామాల్లో ఇరిగేషన్ కాలువల్లో తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులను పరిశీలించారు. ఇరిగేషన్ కెనాల్స్ నుండి అనధికార సాగునీటి వినియోగం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.నాగార్జునరావు, ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్, తహశీల్దార్లు సుమతి, రమాదేవి, ఇంజినీర్లు పి.సుబ్రహ్మణేశ్వరరావు, ఎస్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మురళీకృష్ణంరాజు, నీటిపారుదల సంఘాల ఛైర్మన్ వెలమాటి రామచంద్రప్రసాద్, సాగునీటి సంఘాల అధ్యక్షులు చలసాని వెంకట రాంబాబు, నెరుసు వెంకటరమణ, పర్వతనేని రంగారావు, స్థానిక రైతులు, ప్రముఖులు ఉన్నారు.

కాల్వను పరిశీలిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

## సిఐటియు పోరాటాల ఫలితమే కూలిరేట్ల పెంపు

**హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుర్గారావు**

**భీమడోలు :** సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో జరిపిన చర్చలు, చేసిన పోరాటాల ఫలితంగా కూలి రేట్ల పెంపు సాధ్యమైందని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుర్గారావు, మేస్త్రి త్రిమూర్తులు, యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, మత్తే ప్రసాద్ అన్నారు. పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో పనిచేసే హమాలీ కార్మికుల కూలి రేట్లు పెరిగాయి. 2024వ సంవత్సరం జనవరి నుంచి పెరిగిన కూలి రేట్లను ఎరియర్స్ రూపంలో చెల్లించనున్నట్లు ప్రభుత్వం జిఒ 14ను విడుదల చేసింది. ఈమేరకు భీమడోలు మండలం పాతూరు వద్ద గల పౌర సరఫరాల సంస్థ మండల స్థాయి గోదాము ఆవరణలో జిల్లా హమాలీ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఆనందోత్సవాల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి దుర్గారావు, మేస్త్రి త్రిమూర్తులు, యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, మత్తే ప్రసాద్ మాట్లాడుతూ దీనికోసం సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో నిరసన కార్యక్రమాలను కూడా చేపట్టినట్టు వారు గుర్తు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు మాట్లాడుతూ పౌరసరఫరాల సంస్థలో పనిచేసే హమాలీ కార్మికులకు గత 40 సంవత్సరాల కాలంగా రెండు సంవత్సరాలకు ఒక పర్యాయం కూలి రేట్లు పెంపు జరిగేదన్నారు. గత ప్రభుత్వంలో ఆవిధంగా జరగలేదని విమర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో చర్చలు జరిపినప్పటికీ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం కాలేదన్నారు. ఈ నేపథ్యంలో నిరసన కార్యక్రమాలను కార్మికులు చేపట్టినట్టు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం క్వింటాకు రూ.25 నుంచి 28 కూలి రేట్ల పెంపుతో పాటు బోనస్ స్వీట్ బాక్స్‌లకు మంచినీటితో పాటు యూనిఫామ్ ధరలు పెంచుతూ ఆదేశాలు జారీ అయినట్టు తెలిపారు. ఇదేక్రమంలో దశాబ్దాల కాలంగా కార్మికులకు రిటైర్మెంట్ అనంతరం గ్రాట్యుటీ చెల్లింపు అమలు కాలేదని, కనీసం వచ్చే సంవత్సరంనుంచైనా ప్రతి కార్మికుని సర్వీస్ ఆధారంగా దీన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.



స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న సిఐటియు నాయకులు

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై చర్చించాలి

**సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారావు**

**నిడమర్రు :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారపల్లి రమణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిడమర్రు, అడవికొలను, చానమిల్లి పలు గ్రామాలతో పాటు పెదనాండ్రకొలను భవన నిర్మాణ కార్మికుల సమావేశం శనివారం చిన్నిమిల్లి రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నారపల్లి రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని, వారి కుటుంబాలతో కలుపుకుంటే కోటి మంది ఉన్నారని, మీకు ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఎన్నికల హామీల్లో మా ప్రభుత్వం అధికారంలో రాగానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీని ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. సంక్షేమ బోర్డుకి కోటి రూపాయలు ఇస్తానన్న హామీలని అమలు చేయాలని, చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో చర్చించి తక్షణమే కార్మిక సంక్షేమ పథకాలపై ఉన్న నిషేధం, 12 14 మెమో ఎత్తివేసి వెంటనే సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, పెండింగ్ క్లైములు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పెరికల శ్రీను, టేకుమూడి ప్రభాకర్ రావు, వి.జగదీష్, కె.సత్యనారాయణ, రమేష్, సుబ్బారావు పాల్గొని మాట్లాడారు.

# ఇష్టారాజ్యం.. అపహాస్యం..!

రాజ్యం గాడి తప్పి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంది. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఇది ప్రస్ఫుటంగా కన్పించింది. ఇక రాష్ట్ర బడ్జెట్ ఉమ్మడి జిల్లావాసులను ఊరించి ఉసూరుమన్పించింది. కొల్లేరు అంశం అంతులేని కథలా సాగుతూనే ఉంది.

పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ఓటర్ల నమోదు నాటి నుంచే అధికారపక్షం ప్రత్యేక కేంద్రీకరణతో ఓట్ల చేర్పింపు చేపట్టింది. ఈ ప్రక్రియలో మంత్రులు, ఎంఎల్‌ఎలు సైతం నిమగ్నమవ్వడం, బూత్‌స్థాయి నేతలకు సైతం అధిష్టానం ఓటర్ల చేర్పింపుపై టార్గెట్లు పెట్టడం ఆనాడే చర్చనీయాంశమైంది. అయితే ఓటర్ల చేర్పింపులో అధికార పార్టీ దుందుడుకు వైఖరి, ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వెరసి ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఇక ఎన్నికల షెడ్యూల్ వెలువడడం, నోటిఫికేషన్ జారీ అయ్యి నామినేషన్ల పర్వం ప్రారంభమైనా కోడ్ అమలులో అధికార యంత్రాంగం విఫలం కావడం అందరికీ తెలిసిందే. అదే స్థితి పోలింగ్ రోజు ఎక్కువగా కన్పించింది. తప్పుల తడకగా ఉన్న ఓటర్ల జాబితా అందరికీ పరీక్ష పెట్టింది. ఒకే పేరు, ఒకే ఫొటో, చిరునామాతో రెండు, మూడేసి ఓట్లు ఉండటం అవీ ఒకే వరుస క్రమంలో ఉండడం, దీనిపై అధికారులు నోరు మెదపకపోవడం గమనార్హం. ఇదే క్రమంలో ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ క్రమేపీ ఊపందుకుంది. తర్వాత ఎండ తీవ్రత నేపథ్యంలో ఇక ఓటింగ్ తగ్గుముఖం పడుతుందనుకున్న తరుణంలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఒకింత ఉద్రిక్తత, ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి ప్రధాన కారణం ఇటు పోలీసు, అటు పోలింగ్ అధికారుల నిర్లక్ష్యం, ఉదాశీన వైఖరే అనే విమర్శలు విన్పిస్తున్నాయి. పిడిఎఫ్ అభ్యర్థి తరపున నిబంధనలకు లోబడి పోలింగ్ కేంద్రానికి దూరంగానే ఓటర్ల స్లిప్‌లు అందిస్తున్న సిఐటియు నేత బి.సోమయ్యను ఏలూరు పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో నిర్బంధించారు. అదే ప్రాంతంలో టిడిపి శ్రేణులు నేరుగా పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం నిర్వహిస్తున్నా, సమీపంలోనే సొమ్ము పంచుతున్నా పట్టించుకున్న పరిస్థితి లేదు. ఇక ఓటరు స్లిప్‌తోపాటు ఎన్నికల సంఘం తెలిపిన ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదోకటి కచ్చితంగా ఒరిజినల్ తీసుకొచ్చి చూపితేనే ఓటు ఇస్తారు. అయితే పోలింగ్ అధికారులు చివరి గంటలో దానికి భిన్నంగా గుర్తింపుకార్డు జిరాక్స్ తీసుకొచ్చినా ఓటింగ్‌కు అనుమతివ్వడం, దానికి టిడిపి అభ్యర్థి ఏజెంట్ మినహా మిగిలిన వారు అభ్యంతరం తెలిపినా అధికారులు స్పందించకపోవడంతో దొంగ ఓట్లు పెద్దసంఖ్యలో పోలయ్యాయని తెలుస్తోంది. పోలింగ్ అధికారుల తీరు వల్ల ఘర్షణలు సైతం చోటుచేసుకున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇది మొత్తం పోలింగ్, ఎన్నికల ప్రక్రియకు, అధికారుల తీరుకు మాయని మచ్చగా మిగిలిందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. దీనిపై ఎన్నికల సంఘంతోపాటు జిల్లా అధికారులు కూడా ఒకసారి మననం చేసుకోకపోతే ప్రజాస్వామ్యాన్నే అపహాస్యం చేసినట్లవుతుంది.

ఇక రాష్ట్ర బడ్జెట్ ఊరించి ఉసూరుమన్పించింది. ప్రధానంగా పోలవరం నిర్వాసితులకు పరిహారం, ప్యాకేజీ అమలుకు నిధుల కేటాయింపు లేకపోవడం, డెల్టా ఆధునికీకరణకు సంబంధించి అత్తెసర కేటాయింపులే చూపడం, సాగునీటి ప్రాజెక్టులకు పరిమితంగానే నిధుల కేటాయింపు, ఇక గోదావరిపై నరసాపురం-సఖినేటిపల్లి, కోడేరు-అయోధ్యలంక నడుమ వంతెనల నిర్మాణం, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలపై ఎటువంటి స్పష్టతా బడ్జెట్‌లో కన్పించలేదు. దీంతో జిల్లావాసులు మరోసారి రాష్ట్ర బడ్జెట్‌పై పెదవి విరిచారు. సూపర్ సిక్స్‌కు సంబంధించి కదలిక ఉన్నట్లు పేర్కొన్నా కార్యాచరణ ఎప్పుడోననే విమర్శలు విన్పిస్తున్నాయి.

కొల్లేరులో చెరువుల ధ్వంసంతో మరోసారి చర్చనీయాంశమైంది. కోర్టు ఆదేశాలతో అధికారులు చెరువుల ధ్వంసం చేపట్టారు. ఎకో సెన్సిటివ్ జోన్‌పై సభలు నిర్వహించినప్పుడే సిపిఎం, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తాజాగా చెరువుల ధ్వంసంతో ఎంపీ, ఎంఎల్‌ఎలు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. ఎప్పటిలానే మళ్లీ సమస్యలన్నీ అడిగి తెలుసుకున్నారు. అయితే త్వరలోనే మళ్లీ అధికారులతో సమావేశమవుదామని చెప్పడం తప్ప సిఎం నుంచి ఎటువంటి స్పష్టమైన హామీ దక్కలేదు. దీంతో కొల్లేరు వాసుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఏదేమైనా ప్రభుత్వ తీరు అపహాస్యం పాలయ్యేటట్లు ఉందనే వ్యాఖ్యానాలు విన్పిస్తున్నాయి.

**- వియస్ఎస్‌వి.ప్రసాద్**

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

**పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సాయి రమేష్**

**భీమడోలు :** భీమడోలు ప్రాంతీయ పశువైద్యశాల పరిధిలో గల ఐదు మండలాలకు చెందిన పశువైద్యశాలలో ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకు జాతీయ పశువ్యాధి నియంత్రణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఇకుర్తి సాయి రమేష్ తెలిపారు. ఈమేరకు భీమడోలులోని ప్రాంతీయ పశు వైద్యశాలలో గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ పశు వైద్యశాల పరిధిలో 18,300 ఆవులు, 67,950 గేదెలు ఉన్నాయన్నారు. పథకం అమలు ద్వారా 2030 సంవత్సరాంతానికి గాలికుంట వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. దీనిలో భాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న జాతీయ పశువ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గేదెలకు, ఆవులకు గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు వేస్తామన్నారు. దీనికి అదనంగా నాలుగు నుంచి ఎనిమిది నెలల మధ్య వయసు గల 1600 ఆవుపెయ్యలకు, సుమారు ఏడు వేల గేదె పెయ్యలకు బ్రు సెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను వేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పాడి రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండుగొలను, పూళ్ల పశు వైద్యాధికారులు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ రమ్యశ్రీ పాల్గొన్నారు.

## వెల్లమిల్లిలో చేప నారు పంపిణీ

**ఉంగుటూరు :** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా వెల్లమిల్లిలో వీరభద్రకర్ర చెరువులో 60 వేల చేప నారును సోమవారం విడిచిపెట్టారు. బాదంపూడి మత్స్య అభివృద్ధి కార్యాలయం పరిధిలో బొమ్మిడి మత్స్యకార సొసైటీ సభ్యులకు వీరభద్ర కర్రచెరువులో చేపలు పెంచి వాటి ఫలసాయాన్ని సొసైటీ సభ్యులు పంచుకుంటారు. పిఎంఎంఎస్‌వై పథకంలో భాగంగా బొమ్మిడి మత్స్యకార సొసైటీ సభ్యులకు 60 శాతం రాయితీపై చేప పిల్లలను సంఘం సభ్యుల సమక్షంలో చెరువులో వదిలారు. డిఎఫ్ఒ కెఎస్‌సి.నాగలింగాచారి, ఎడి బి.నరసయ్య, బాదంపూడి ఎఫ్‌డిఒ కె.మంగారావు, విఆర్ఒ రమణారావు, బొమ్మిడి ఫిషర్‌మెన్ సొసైటీ సభ్యులు టి.వరహాలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

చెరువులో చేప నారును వదులుతున్న అధికారులు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఏలూరు :** ఈనెల 2వ తేదీన ఏలూరు 1ప పట్టణంలో గల కోటదిబ్బ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ కెనాల్ ఫీడర్ ఎబి స్విచ్ మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల పెరుగుచెట్టు, అంబికా థియేటర్, కెనాల్ రోడ్, నవాబ్ పేట, బావిశెట్టివారిపేట, నల్లబిల్లి, మున్సిపల్ ఆఫీసు పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునన్నారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

**ముసునూరు :** పేదవారికి వైద్యానికి అయ్యే ప్రతి రూపాయి తిరిగి మరలా చెల్లించి వాడిపై భారం మోపకుండా ఉండే ప్రభుత్వం మాదని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన ఉప్పే శేషబాబు గుండె ఆపరేషన్ నిమిత్తం ముందస్తు రూ.3.5 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును క్యాంప్ కార్యాలయంలో కూటమి నాయకులతో బాధిత కుటుంబానికి అందజేశారు. ఆయనతో పాటు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘు బాబు, పాశం నాగబాబు, రంగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**టి.నరసాపురం:** ఆరోగ్యమే మహా భాగ్యమని మాజీ జెడ్పిటిసి సభ్యులు నల్లూరి వెంకట చలపతిరావు అన్నారు. మండలంలోని రాజు పోతేపల్లి గ్రామంలో ఆయన నివాసం వద్ద శుక్రవారం గ్రామానికి చెందిన షేక్ రమీజాకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. షేక్ రమీజా అనారోగ్యానికి గురికావడంతో హాస్పిటల్ ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.35,916 రూపాయల చెక్కు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## చెలికాని రాజబాబు మృతికి సంతాపం

**ద్వారకాతిరుమల :** మండలంలోని సిహెచ్.పోతేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి చెలికాని రాజబాబు ఇటీవల కీర్తిశేషులైనారు. శనివారం పెదకార్యం సిహెచ్.పోతేపల్లిలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. సంతాప సభలో ఏలూరు పార్లమెంటు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాజకీయంగానూ రాజబాబుతో ప్రచారంలో తిరుగుతున్నప్పుడు నాకు గుర్తింపు వచ్చిందన్నారు. ఆయన జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపి.రామచంద్రరావు, మాజీ హోంమంత్రి తానేటి వనిత, ప్రస్తుత టిడిపి ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు.

## హరినాథ్ బాబు సేవలు అభినందనీయం

**ఏలూరు సిటీ :** ఏలూరు నగర పాలక సంస్థలో 43 సంవత్సరాల పాటు ఎటువంటి రిమార్కు లేకుండా ఉద్యోగవిరమణ చేస్తున్న సిహెచ్.హరినాథ్ బాబును నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్‌కుమార్ అభినందించారు. ఇంజనీరింగ్ విభాగం వాటర్ సప్లై లో ఎన్ఎంఆర్‌గా చేరి పంపుల చెరువు రెగ్యులర్ పంప్ హౌస్ క్లీనర్‌గా, ఫిట్టర్‌గా, ఎస్ఆర్ వన్‌లో ట్యాప్ ఇన్‌స్పెక్టర్‌గా 43 సంవత్సరాలు సర్వీస్ చేసి ఉద్యోగవిరమణ పొందిన హరినాథ్ బాబును ఓ జోసెఫ్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్పొరేషన్ అధికారులు ఘనంగా సత్కరించారు. శనివారం స్థానిక కోటదిబ్బ పెన్షనర్స్ కళ్యాణ మండపంలో హరినాథ్ బాబు వీడ్కోలు సభ జరిగింది.

## 'కరెంటు స్తంభాల పనులు చేపడతాం'

**చింతలపూడి :** అంకమ్మ గుట్ట ఎస్సీ కాలనీ ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ అన్నారు. 23వ తేదీన ప్రగడవరంలో అంకమ్మ జాతరకు వచ్చిన ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ప్రగడవరం ఎస్సి కాలనీలోకి వెళ్లినప్పుడు అక్కడ కొంతమంది మహిళలు కరెంటు పోల్స్ అడగడం జరిగింది. ఆయన ఆదేశాలతో విద్యుత్ అధికారులు వచ్చి పనులు త్వరలో చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగోపు కృష్ణమూర్తి, తుమ్మూరి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**టి.నరసాపురం :** మండలంలోని తెడ్లం గ్రామానికి చెందిన కంకిపాటి మార్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన కేతిరెడ్డి సీతా రామిరెడ్డి చంద్ర కాంతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా టిడిపి నాయకులు కేతిరెడ్డి వీరారెడ్డి(చినబాబు) ఆదివారం ఆర్థికసాయం అందజేశారు.

## ఆశాలకు గ్రాట్యూటీ చెల్లింపుపై హర్షం

**ఏలూరు అర్బన్ :** ఎపిలో ఆశావర్కర్లకు గ్రాట్యుటీ చెల్లింపునకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెఎసి ఛైర్మన్ చోడగిరి శ్రీనివాస్, కన్వీనర్ నెరుసు రామారావులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీనివల్ల ఆశా వర్కర్లకు ఒక్కొక్కరికి రూ.లక్షన్నర మేర వరకు లబ్ధి చేకూరుతుందని, అలాగే జీతంతో పాటు 180 రోజుల మెటర్నిటీ లీవ్‌కు, ఉద్యోగవిరమణ వయసు 62 ఏళ్ల పెంపుకు కూడా ముఖ్యమంత్రి అంగీకరించారని, దీనివల్ల ఎపిలోని 42,752 మంది ఆశావర్కర్లకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కంటింజెంట్ ఉద్యోగులకు కూడా రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, త్వరలో పిఆర్‌సి కమిషన్ నియమించి, మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ముదినేపల్లి:** గ్రామాభివృద్ధికి తమ అండదండలు అందిస్తామని పెదపాలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు ముందుకు వచ్చారు. మండలంలోని పెదపాలపర్రులోని ఈదర శోభనాద్రి చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 సంవత్సరంలో పదవతరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. తమ వంతుగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్ణయించారు. రక్షిత మంచినీటి సరఫరా పథకం సక్రమంగా పనిచేయకపోవటం, బస్సు షెల్టర్ పునర్ నిర్మాణం, జాతీయ రహదారి వెంబడి మొక్కలు పెంచటం, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం వంటివి చర్చకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో బొప్పన శ్రీనివాస్, రామ్ మోహన్, వేణు గోపాల్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల దాడి

**జీలుగుమిల్లి :** మండలంలోని పి.అంకంపాలెం గ్రామంలో పురుగుమందుల, ఎరువుల దుకాణాలపై శనివారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడులలో గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, లక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్ దుకాణాలలో అక్రమంగా నిల్వ ఉంచిన పురుగుమందులు, ఎరువులను గుర్తించినట్లు విజిలెన్స్ ఎఒ మీరయ్య తెలిపారు. వాటి విలువ రూ.8 లక్షల 93 వేల 850 వరకు ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఈ దాడులలో విజిలెన్స్ ఎఒ మీరయ్య, వ్యవసాయాధికారి కె.గంగాధరం పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**ఏలూరు స్పోర్ట్స్:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఒక ఫ్యాన్సీ వ్యాపారి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు పత్తేబాద్‌కు చెందిన బొల్లెపు విద్యాసాగర్(38)కి భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు(5సంవత్సరాలు, 2 సంవత్సరాలు) ఉన్నారు. విద్యాసాగర్ పత్తేబాదలో ఒక ఫ్యాన్సీ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. వ్యాపారం నిమిత్తం గత కొంత కాలం నుంచి అనేక ఆటుపోటులకు గురై అప్పులు చేశారు. వాటిని తీర్చే మార్గం కానరాక శనివారం మధ్యాహ్నం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

## రైలు ఢీకొని వృద్ధుడి మృతి

**ఏలూరు స్పోర్ట్స్ :** రైలుపట్టాలు దాటుతున్న ఒక వృద్ధుడిని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఏలూరు శంకరమఠం వీధికు చెందిన చానా బాషా(64) శనివారం మధ్యాహ్నం ఏలూరు గన్‌బజార్ వద్ద రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రైల్వే ఎస్ఐ వి.సైమన్ తన నిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి బంధువులకు అప్పగించారు.

## నాటుసారా విక్రేత అరెస్ట్

**ఆగిరిపల్లి:** ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని సింహాద్రి అప్పారావుపేట గ్రామంలో జరిపిన దాడుల్లో 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కూరాకుల శ్రీనివాసరావు అనే సారా తయారీదారుడిపై కేసు నమోదు చేసినట్లుగా ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్.అజయ్‌కుమార్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారీ చేసినా, అమ్మినా, సారా తయారీకి బెల్లం విక్రయించినా, బెల్లపు ఊటను కలిగివున్న భూ యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814



కలిదిండిలో పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలం వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా బర్రింకలపాడు గిరిజన గురుకుల జూనియర్ కళాశాల, డిఎన్ఆర్ ఒకేషనల్ కళాశాల నుంచి మొత్తం 225 మంది విద్యార్థులకు గాను 176 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు కళాశాల ఇన్‌ఛార్జి బంగారు బాబు తెలిపారు. 49 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎటువంటి మాస్ క్యాంపెయింగ్ లేకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

**తొలి రోజు తెలుగు పరీక్షకు 12 మంది గైర్హాజరు**

**కలిదిండి :** స్థానిక అల్లూరి సీతారామరాజు జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎగ్జాం చీఫ్ సూపరిటెండెంట్ నంబూరి గోపాలకృష్ణంరాజు తెలిపారు. మండలంలోని రెండు ప్రభుత్వ, ఒక ప్రయివేటు కళాశాల నుంచి మొత్తం 194 మంది విద్యార్థులు తెలుగు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 182 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలిరోజు పరీక్ష కావడంతో విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తెలుగు పరీక్షకు 94 శాతం విద్యార్థులు హాజరైనట్టు నంబూరి గోపాలకృష్ణం రాజు తెలిపారు.

**చింతలపూడి :** మండలంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. హాయిగ్రేవా, అర్పణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3 సెంటర్‌లలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 756 మంది విద్యార్థులు ఉండగా 701 మంది హాజరైయ్యారు. 55 మంది గైహాజరైయ్యారు.

**ముదినేపల్లి :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు శనివారం ముదినేపల్లిలో ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షల్లో 181 మంది విద్యార్థులు పరీక్షలు రాయల్సి ఉండగా 172 మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 9 మంది గైహాజరైనట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మూర్తి తెలిపారు. ముదినేపల్లిలోని విఆర్, వికాస్ ప్రయివేట్ కళాశాలల విద్యార్థులతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాశారు.

**పోలవరం :** మండలంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పరీక్షలు 12 గంటలకు ముగిసాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె.సజినీ మాట్లాడుతూ మొదటి సంవత్సరం పరీక్షలు 82 మంది హాజరయ్యారని, నూటికి నూరు శాతం హాజరు నమోదయినట్లు తెలిపారు. పోలీసు బందోబస్తు కార్యక్రమాలను డిఎస్‌పి ఎం.వెంకటేశ్వరరావు, సిఐ బాల సురేష్ బాబు, ఎస్ఐ పవన్ కుమార్ పర్యవేక్షించారు.




చింతలపూడిలో..

## సంపద తయారీ కేంద్రం సేవలు వినియోగించుకోవాలి

**భీమడోలు :** గ్రామపంచాయతీలు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సేవలను వినియోగించుకొని, పంచాయతీకి అదనపు ఆదాయ వనరుగా మార్చుకోవాలని భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. మండలంలోని గుండుగొలను, లక్ష్మీపురం, ఆగడాల లంక, చెట్టున్నపాడు గ్రామాలలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామపంచాయతీ విస్తరణాధికారి ఎ.సుందరితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పెన్షన్ల పంపిణీ తీరును పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. అదేవిధంగా ఆయా పంచాయతీల పరిధిలోని చెత్త నుంచి సంపద తయారీని సందర్శించారు. పనితీరు మెరుగుకు తగు సూచనలు చేశారు. మండలంలో ఈరోజు, రేపు నిర్వహించనున్న ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇంటింటికి తిరిగారు. కరపత్రాల పంపిణీ చేశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి తమ వద్దకు వచ్చే పంచాయతీ సిబ్బందికి వాటిని అందజేయాలని గ్రామస్తులను కోరారు. ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. గ్రామ పంచాయతీలు వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీని చేపట్టాలని, వీటిని పంచాయతీ అదనపు ఆదాయ వనరులుగా మార్చుకోవాలని సూచించారు. ఇదేక్రమంలో సేకరించిన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు రీసైక్లింగ్ చేసేందుకు అనువుగా మార్చి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపే కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రస్తుతం తక్కువ నీటిమట్టంతో ఉన్న చెరువులను వెంటనే నింపుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు మురళీ, లావణ్య, రాజు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒ పద్మావతి దేవి

## శ్రీశుభాంగ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో చింతమనేని హనుమంతరావుకు చెందిన శ్రీశుభాంగ ఫిల్లింగ్ స్టేషన్‌ను గోపాలపురం నియోజకవర్గం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధి, ఏపూరి దాలయ్య, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, పోలిన శ్రీను, ఇమ్మడి రత్నాజీ, మట్టపర్తి రూపేష్ కుమార్, జెడ్‌పిటిసి సభ్యులు చిగురుపల్లి శామ్యూల్, జనసేన మండల అధ్యక్షుడు దాకారపు నరసింహమూర్తి, పోతన ధర్మయ్య, ముత్తింటి సత్యనారాయణ, నాదెళ్ల సురేంద్ర, వడ్లపూడి శ్రీనివాస్, మండలంలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి

## వేతన జీవులను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

**సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్**

**కుక్కునూరు :** కార్మిక వర్గానికి ప్రాధాన్యత లేని బడ్జెట్ దుర్మార్గం అని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని విమర్శించారు. శనివారం అల్లూరి సీతారామరాజు హమాలీ కార్మికుల యూనియన్ సమావేశం తిరోజుల సురేష్ అధ్యక్షతన జిసిసి పాయింట్ వద్ద జరిగింది. ఈ సమావేశంలో సాయికిరణ్ పాల్గొని మాట్లాడుతూ సాధారణంగా బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారంటే వేతనాలు పెరుగుతాయని ఎదురుచూసే వేతన జీవుల ఆశలను రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అడియాసలు చేశారన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ ప్రసంగంలో కొన్ని పథకాల అమలు కోసం కేటాయింపులు చేస్తామన్నారు తప్ప, జీతాల కోసం పనిచేస్తున్న కార్మికులకు బడ్జెట్‌లో చోటు ఇవ్వలేదు. ఎటువంటి జిఒ ఇవ్వకుండానే మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేసిన ఘనత తమదేనని చెప్పుకోవడం చూస్తే గడ్డి చూపించి గుర్రాన్ని పరిగెత్తించడం వంటిదే. ఇతర వాగ్దానాలను విస్మరించారని ఆయన మండిపడ్డారు. సామాన్యుల సంతోషమే రాజుల సంతోషమని బడ్జెట్ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం చెప్పుకుంది. కానీ అందుకు భిన్నంగా ఉందన్నారు. గత ప్రభుత్వ విచ్ఛిన్నం వల్ల అప్పు తీసుకునే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా మిగిలిందని ప్రసంగంలో చెబుతూనే ఈ బడ్జెట్‌లో రూ.80 వేల కోట్లు అప్పులను ప్రతిపాదించారు. వేతనాల కోసం, కూలి కోసం శ్రమ చేసి బతికేవారికెవ్వరికైనా సంక్షేమ పథకాలు మాత్రమే సంతృప్తి పర్చలేవని 2024 రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో తేలింది. ఈ ఫలితాల నుండైనా కూటమి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదు. కార్మికుల వేతనాల కోసం, సంక్షేమం కోసం తగిన విధంగా బడ్జెట్ ప్రతిపాదనల్లో తగిన మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హమాలీలు నెర్రబోయిన సాయిరాం, కారం రమేష్, లాడే వెంకట్రావు, కడారి తిరపతయ్య పాల్గొన్నారు.

## పలుచోట్ల పెన్షన్ల పంపిణీ

**జీలుగుమిల్లి :** మండల వ్యాప్తంగా 4,235 పెన్షన్‌లకు గాను 3,949 ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను సచివాలయ సిబ్బందితో శనివారం పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ కె.వెంకటలక్ష్మి తెలిపారు. మండలం మొత్తం మీద 93 శాతం పెన్షన్ల ప్రక్రియ పూర్తయినట్లు ఆమె తెలిపారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్

**నూజివీడు టౌన్ :** నూజివీడు టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీస్ అధికారులు స్టేషన్‌లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు వంటివి వివరించారు.

## మధ్యాహ్న భోజనంలో నూతన మెనూ అమలు

ప్రజాశక్తి - భీమడోలు

మధ్యాహ్న భోజనం పథకం అమలులో భాగంగా నేటి నుంచి నూతన మెనూ అమలు కానున్నట్లు భీమడోలు విద్యాధికారి-2 భాస్కర్ కుమార్ తెలిపారు. మండలంలోని వివిధ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో నూతన మెనూ అమలు, అకాడమిక్ విషయాలను పరిశీలించారు. మెరుగైన విద్యాబోధనకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తులసి, బాల భాస్కర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరంలో మందుల పంపిణీ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని రావిచర్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి, గ్రామ సర్పంచి కాపా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరివీధి కృష్ణ తన తల్లిదండ్రుల పేరిట సేవా ట్రస్ట్ ఏర్పాటుచేసి, నిజమైన పేదలకు వైద్య సేవలు క్షేత్రస్థాయిలో అందజేయడం అభినందనీయమన్నారు. యువ న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయసేవ అందించడమే కాక, పేద కుటుంబాలకు వైద్య సేవలను చేరువ చేయడం ప్రశంసనీయమన్నారు.

## అభాగ్యులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**నూజివీడు టౌన్ :** నూజివీడు పట్టణ పరిధిలో కుటుంబాల నిరాదరణకు గురైన, మతిస్థిమితం లేని అభాగ్యులను ప్రభుత్వమే ఆదుకోవాలని పలువురు సామాజికవేత్తలు సూచిస్తున్నారు. పట్టణ పరిధిలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట పాడుపడిన భవనం వరండాలో ఓ వృద్ధుడు కొన్ని సంవత్సరాలుగా మతి స్థిమితం లేకుండా జీవిస్తున్నారు. ఎవరైనా దయ తలచి ఆహారం తీసుకువచ్చినా.. కావాలని, వద్దని చెప్పలేని దుస్థితిలో ఉన్నారు. పట్టణంలో మరో నలుగురు ఇదే తీరుగా సంచరిస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం ఆదరించాలని పలు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రభుత్వం ఆధీనంలో కొనసాగే హోమ్స్, వృద్ధాశ్రమాలలో ఆశ్రయం కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**IN THE HONOURABLE COURT OF ADDITIONAL FAMILY JUDGE AT VISAKHAPATNAM**
**O.P. 1549/2023**

**Between:**
Sri Miriyala Sai Krishna ...Petitioner
**And:**
Smt. Miriyala Naga Venkata Sai Saranya ...Respondent

**NOTICE**

To, **The Respondent:**
**Smt. Miriyala Naga Venkata Sai Saranya,**
W/o. M. Sai Krishna,
D/o. Manda Subhramanyam,
R/o D.No.5-135,
Gandhi Bomma Centre,
Tadikalapudi Village,
Kamavarapu
Kota Mandal, Eluru District.

Please take notice that the above O.P.1549/2023 filed by the petitioner against the respondent for restitution of conjugal rights and the matter stands posted to **21-03-2025** for your appearance. You are here by required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-03-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
**S.VASU,** Advocate,
Visakhapatnam.
Cell: 9989154100.

**గ్రామపంచాయతీ కార్యాలయము, కొమ్మూరు**

**టెండరు ప్రకటన**

తేది.01-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, కొమ్మూరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 06-03-2025వ తేదీ ఉదయం 11.00 లకు కొమ్మూరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 2.00 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం. | పనిపేరు | సంఖ్య | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1 | పారిశుద్ధ్యం-ప్రజారోగ్యం నిర్వహణ | 1 | 1-4-2025 నుండి 31-3-2026 వరకు | 500/- |
| 2 | మంచినీటి సరఫరా నిర్వహణ | 1 | 1-4-2025 నుండి 31-3-2026 వరకు | 500/- |
| 3 | వీధి దీపాల నిర్వహణ | 1 | 1-4-2025 నుండి 31-3-2026 వరకు | 500/- |

*నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.*

సం/- **ఒరుగు గోపాలకృష్ణ**
గ్రామపంచాయితీ కార్యదర్శి, కొమ్మూరు, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **కోసూరి ఏసు**
సర్పంచ్, కొమ్మూరు గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

ప్రకటన
**మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు**
**E.A.No. 216/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016**

***Between:***
పోతాబత్తుల శ్రీను, S/o. మీరయ్య, శివకోడుపాలెం, రాజోలు మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

**నోటీసు**

పై గ్రంథంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
**ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

**M. Venkata Rama Reddy**
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

**పాస్‌పోర్ట్ పోయినది**

గొట్టుముక్కల సింధు భార్గవి, భర్త: ఈశ్వర కృష్ణరాజు, డోర్ నెం. 1-67, ఏక్సిస్ బ్యాంక్ వద్ద, పూలపల్లి, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా, ఏ.పి. ప్రజలకు తెలియజేయునది ఏమనగా,
నేను ది. 14-3-2016 లో వైజాగ్ పాస్‌పోర్ట్ ఆఫీసులో **N7196024** పాస్‌పోర్ట్ పొందియున్నాను. ది. 09-4-2024 న నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ తీసుకొని మా ఇంటి నుంచి పూలపల్లి జెరాక్స్ సెంటర్‌కు నడిచి వెళుతుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ దారిలో పడిపోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన నా పై అడ్రస్ కు అందజేయగలరు.

**నా సెల్ నెం. 99496 94747**

**పాస్‌పోర్ట్ పోయినది**

గొట్టుముక్కల సింధు భార్గవి, భర్త: ఈశ్వర కృష్ణరాజు, డోర్ నెం. 1-67, ఏక్సిస్ బ్యాంక్ వద్ద, పూలపల్లి, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా, ఏ.పి. ప్రజలకు తెలియజేయునది ఏమనగా,
మా మైనర్ కుమార్తె, విద్యార్థి అయిన, గొట్టుముక్కల లక్ష్మి సహస్ర ది. 14-3-2016 లో వైజాగ్ పాస్‌పోర్ట్ ఆఫీసులో **N7196431** పాస్‌పోర్ట్ పొంది ఉంది. ది. 09-4-2024 న తన ఒరిజినల్ పాస్‌పోర్ట్ తీసుకొని మా ఇంటి నుంచి పూలపల్లి జెరాక్స్ సెంటర్‌కు నడిచి వెళుతుండగా తన ఒరిజినల్ పాస్‌పోర్ట్ దారిలో పడిపోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన నా పై అడ్రస్ కు అందజేయగలరు.

**నా సెల్ నెం. 99496 94747**

ప్రకటన
**మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు**
**E.A.No. 232/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016**

***Between:***
వాటాల అనురాధ, W/o. నిరంజనరావు, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

**నోటీసు**

పై గ్రంథంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
**ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

**M. Venkata Rama Reddy**
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
**మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు**
**E.A.No. 220/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016**

***Between:***
వాటాల దుర్గరాజు, S/o. యోగధరరాజు, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

**నోటీసు**

పై గ్రంథంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
**ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

**M. Venkata Rama Reddy**
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
**మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు**
**E.A.No. 218/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016**

***Between:***
పుచ్చకాయల పుష్పరేణుక, W/o. రఘుబాబు, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

**నోటీసు**

పై గ్రంథంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
**ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

**M. Venkata Rama Reddy**
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

## హెల్పర్ ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

**ఏలూరు :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు హెల్పర్ ఎలక్ట్రీషియన్ కోర్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డిఎల్‌టిసి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ టర్మ్ కోర్స్ కింద హెల్పర్ ఎలక్ట్రీషియన్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఆపైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులని, దరఖాస్తులను ఈనెల 10వ తేదీలోగా డిఎల్‌టిసి కార్యాలయం కలెక్టరేట్ వద్ద ఏలూరు చిరునామాకు పంపాలన్నారు. వివరాలకు 9493482414 నెంబరును సంప్రదించాలని తెలియజేశారు.

ప్రకటన
**మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు**
**E.A.No. 217/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016**

***Between:***
పుచ్చకాయల రఘుబాబు, S/o. వసంతరావు, పుచ్చకాయలవారివీధి, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

**నోటీసు**

పై గ్రంథంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
**ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

**M. Venkata Rama Reddy**
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
**మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు**
**E.A.No. 219/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016**

***Between:***
తిరుమాని లక్ష్మీనారాయణ, S/o. పోతురాజు, పల్లిపాలెం, పెద్దలంక, కలిదిండి ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

**నోటీసు**

పై గ్రంథంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
**ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

**M. Venkata Rama Reddy**
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
**మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు**
**E.A.No. 230/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016**

***Between:***
1) వి. నరేంద్ర శ్రీనివాస్‌రెడ్డి, S/o. శ్రీరామరెడ్డి, డోర్ నెం: 4-11-4/5, కొండలమ్మ పుంత ఏరియా, తణుకు, ప॥గో॥జిల్లా.
2) వి. విజయ భాస్కరరెడ్డి, S/o. అమ్మిరెడ్డి, వెలగలేరు ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

**నోటీసు**

పై గ్రంథంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
**ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

**M. Venkata Rama Reddy**
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

వేలం ప్రకటన
**మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు - నూజివీడు**
**ఇ.పి.నెం. 29/2014**
**యల్.ఏ.ఓ.పి.నెం. 84/2004**

**బిట్వీన్ :**
పెనుగొండ బేబి సరోజిని ...డి. హెచ్. ఆర్/క్లమెంట్
**మరియు**
ది.రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, నూజివీడు ...జె.డి.ఆర్

ఈ దిగువ షెడ్యూలు దాఖలా చరాస్తి పై తెలిపిన జె.డి.ఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండి పై తెలిపిన జె.డి.ఆర్ గారి కార్యాలయములో ఈ డిక్రీ క్రింద జప్తు, చార్జీ కాబడి వేలం కావలసియున్న చరాస్థి వివరం.

| | | |
|---|---|---|
| చెక్క టేబుల్స్ | 10 | రూ. 3,000-00 |
| ఇనుప కుర్చీలు | 30 | రూ. 3,000-00 |
| యస్.టైప్ కుర్చీలు | 20 | రూ. 3,000-00 |
| ఇనుప బీరువా | 5 | రూ. 7,500-00 |
| సీలింగ్ ఫ్యాన్లు | 10 | రూ. 10,000-00 |
| కంప్యూటర్స్ | 2 | రూ. 20,000-00 |
| మొత్తం: | | రూ. 46,500-00 |

**డిహెచ్ఆర్ విలువ రూ. 46,500/-**
**అమీనా విలువ రూ. 40,000/-**

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టువారు **ది. 19-03-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** బహిరంగ వేలం వేయుదురు. కావున కావలసిన వారు పాడుకొనవచ్చును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
**తదుపరి వాయిదా : 26-03-2025వ తేదీన**

**మన్నం రమేష్**
నూజివీడు డి. హెచ్.ఆర్ తరపు న్యాయవాది
ది.01-3-2025 నూజివీడు
సెల్ నెం: 94402 57636